ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ 16.01.2025 సమయం. 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు , పెన్షనర్లకు 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది.
2. అవినీతిని పూర్తిగా అరికట్టడం వల్లే రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయగలుగుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
3. ఫార్ములా ఈ రేస్ కేసులో విచారణ నిమిత్తం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి తారక రామారావు ఈరోజు ఈడీ ఎదుట హాజరయ్యారు.
4. కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి 83వ జయంతి సందర్భంగా ఈరోజు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.

**PAY COMMISSION:**

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు , పెన్షనర్లకు 8వ వేతన సంఘాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు కేంద్ర సమాచార, ప్రసారశాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ న్యూఢిల్లీలో ఈరోజు ఒక ప్రకటన విడుదల చేశారు. 7వ వేతన సంఘం పదవీకాలం 2026తో ముగియనుందని , ఇప్పుడు 8వ వేతన సంఘం ఏర్పాటు చేయడం వల్ల పే ప్యానెల్ సిఫార్సులను స్వీకరించేందుకు తగినంత సమయం లభిస్తుందని మంత్రి చెప్పారు. కమిషన్ చైర్మన్ , ఇద్దరు సభ్యుల నియామకం, త్వరలో జరుగుతుందని అశ్విని వైష్ణవ్ చెప్పారు.

**NSD**

**KTR:**

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు , మున్సిపల్ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి తారక రామారావు ఈరోజు ఫార్ములా ఇ రేస్ కేసులో విచారణ నిమిత్తం ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు హాజరయ్యారు. ఆయనను ఈడి అధికారులు దాదాపు 7 గంటల పాటు విచారించారు. అవినీతి నిరోధక శాఖ (ఏసిబి) ఈ కేసును దర్యాప్తు చేస్తుండగా , ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఇడి) అతనితో పాటు హెచ్ఎండిఎలోని మరో ఇద్దరు మాజీ అధికారులపై మనీలాండరింగ్ నిరోధక చట్టం ( PMLA) కింద ఎన్ఫోర్స్ మెంట్ కేసు సమాచార నివేదిక (ఇసిఐఆర్) కూడా నమోదు చేసింది. ఈ కేసులో సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, హెచ్ఎండీఏ మాజీ చీఫ్ ఇంజనీర్ BLN రెడ్డి ఇటీవల ఇదే కేసుపై ఈడీ ఎదుట హాజరై వారి వాంగ్మూలాలను నమోదు చేశారు. తారక రామారావును విచారిస్తున్న ఈడీ కార్యాలయం వద్ద పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. విచారణ ఏజెన్సీ కార్యాలయం వద్ద పెద్ద సంఖ్యలో BRS నాయకులు, కార్మికులు గుమిగూడారు , అయితే తరువాత పోలీసులు వారిని అక్కడి నుంచి ఖాళీ చేయించారు.

**PN**

**CM DELHI:**

ప్రజా ధనాన్ని మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్ రావు దోచుకున్నారని, అటువంటి దోపిడిలను తమ ప్రభుత్వం అరికట్టిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు . ఈరోజు న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి... అవినీతిని తమ ప్రభుత్వం పూర్తిగా అరికట్టడం వల్లే ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు ఆరు హామీలను అమలు చేయగలిగిందని అన్నారు. దావోస్ పర్యటనలో , తెలంగాణకు లక్ష కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని , జనవరి 26న తిరిగి వచ్చిన తర్వాత పెట్టుబడుల వివరాలను తెలియజేస్తానని రేవంత్ రెడ్డి చెప్పారు.

**PN**

**BRS-SC:**

BRS పార్టీ ఈరోజు సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసింది . తమ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరుతూ ఈ పిటిషన్లు దాఖలు చేసింది . ఏడుగురు BRS ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్‌రెడ్డి , కాలె యాదయ్య, సంజయ్‌కుమార్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, ఆరెకపూడి గాంధీలపై కోర్టు ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ రిట్ పిటిషన్ దాఖలు చేయగా, దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించి నందుకు ఆ పార్టీ తరఫున ప్రత్యేక లీవ్ పిటిషన్ దాఖలైంది. అనర్హత వేటుపై నిర్ణయం తీసుకోవాల్సిందిగా స్పీకర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసినప్పటికీ , ఆరు నెలలు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని బిఆర్ఎస్ తన పిటిషన్లలో ఆరోపించింది.

**PN**
**ISRO SPADEX:**

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చరిత్రాత్మక విజయాన్ని సాధించింది. స్పాడెక్స్ మిషన్ కింద చేజర్ , టార్గెట్ అనే రెండు ఉపగ్రహాలను విజయవంతంగా స్పేస్ డాకింగ్ చే యడంతో ఈరోజు ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది. ఇస్రో దేశీయంగా అభివృద్ధి చేసిన భారతీయ డాకింగ్ సిస్టమ్ విజయ వంతం కావడంతో అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ సాంకేతికతను ఉపయోగిస్తున్న నాల్గవ దేశంగా భారత్ అవతరించింది. ఇది కక్ష్యలో ఇంధనం నింపడం , మైక్రోగ్రావిటీలో భారీ మౌలిక సదుపాయాలను సమీకరించడం వంటి కీలకమైన సౌకర్యాలను అందిస్తుంది.

**NSD**
**నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్**

ప్రభుత్వ సంక్షేమ పథకాలైన రైతు భరోసా , ఇందిరమ్మ ఇళ్లు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా , రేషన్‌కార్డులు, ఇతర పథకాలపై క్షేత్రస్థాయిలో సమగ్ర పరిశీలన జరిపి గ్రామ సభల ద్వారా అర్హులైన లబ్ధిదారుల జాబి తాను రూపొందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్

సంతోష్  అధికారులను కోరా రు.  బిజినపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ప్రభుత్వసంక్షేమ పథకాల అమలుపై సమీక్షాసమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజా  సంక్షేమ పథకాల అమలు ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి పథకాల ఫలాలు అందేలా మండల, గ్రామస్థాయి అధికారులు కృషి చేయాలని తెలిపారు.

**PTC, నాగర్‌కర్నూల్ జిల్లా**

**LEAD TRIBUTES:**

కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి 83వ జయంతి సందర్భంగా ఈరోజు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. హైదరాబాద్,  నెక్లెస్ రోడ్డులోని హుస్సేన్ సాగర్ చెరువు ఒడ్డున ఉన్న జైపాల్‌రెడ్డి స్మారక స్థూపం స్ఫూర్తి స్థల్‌ను మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు సందర్శించి దివంగత నేతకు నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు , జైపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు  కూడా  నివాళులర్పించారు.  హైదరాబాద్,  నాంపల్లిలోని  పార్టీ ప్రధాన కార్యాలయం గాంధీభవన్‌లో కాంగ్రెస్ నాయకులు  జైపాల్ రెడ్డి కి  నివాళులర్పించారు. కేంద్ర మంత్రిగా, పార్లమెంటేరియన్‌గా ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు.

DESK

**TRIBUTES:**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కలను సాకారం చేయడంలో కేంద్ర మాజీ మంత్రి  జైపాల్‌రెడ్డి కీలక పాత్ర పోషించారని  ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  అన్నారు. జైపాల్ రెడ్డి జయంతి సందర్భంగా ఢిల్లీలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించా రు.  అనంతరం మాట్లాడుతూ ముఖ్యమంత్రి... జైపాల్ రెడ్డి నైతిక విలువలు పాటిస్తూ గ్రామం నుంచి ఢిల్లీ వరకు తన రాజకీయ జీవితంలో అంచలంచెలుగా ఎదిగారన్నారు.

**PN**

**SAIF ALI KHAN:**

ప్రముఖ బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్ పై ముంబై లోని బాంద్రాలో ఆయన నివాసంలో గత రాత్రి గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు . ప్రస్తుతం సైఫ్ అలీఖాన్ ప్రమాదం నుండి బయటపడి, సురక్షితంగా ఉన్నా రు. ఈ దాడిలో నటుడి వెన్ను ముకకు తీవ్రమైన గాయం కావడంతో తెల్లవారుజామున ముంబై లోని లీలావతి ఆసుపత్రిలో చేరినట్లు వైద్యులు ధృవీకరించారు. చికిత్సను విజయవంతంగా నిర్వహించారని వైద్యులు తెలిపారు. ఎడమ చేయి, మెడపై మరో రెండు గాయాలకు ప్లాస్టిక్ సర్జరీ జరిగింది. సైఫ్ అలీఖాన్ ను ఆపరేషన్ థియేటర్ నుండి ICUకి బదిలీ చే శారు. దుండగుడు మెట్ల మీదుగా ఇంట్లోకి ప్రవేశించాడని పోలీసులు తెలిపారు. నిందితుడిని గుర్తించి, పట్టుకునేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు.

**NSD**

**MANDAVIYA:**

ప్రపంచ స్థాయిలో కార్మికుల కొరత , సంబంధిత సమస్యలను పరిష్కరించడంలో భారత్ కు తగిన సామర్థ్యం వుందని కేంద్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి డాక్టర్ మన్సూఖ్ మాండవీయ స్పష్టం చేశారు. నైపుణ్యాలు , ప్రమాణాల పరస్పర గుర్తింపు లాంటి చర్యలు ఇందుకు దోహదం చేస్తాయని పేర్కొన్నారు. ఉపాధి భవిష్యత్ అన్న అంశంపై న్యూఢిల్లీలో ఈరోజు ఒక సదస్సులో మంత్రి మాట్లాడుతూ... సర్టిఫికేట్స్ కి అతీతంగా నైపుణ్యాలు వృద్ధి చెందాలని , వ్యక్తులకు ప్రాక్టికల్ గా నైపుణ్యాలను అందజేయడంపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. దీనివల్ల , నిరంతరం మారుతున్న పరిశ్రమ డిమాండ్లు , స్వయం ఉపాధి రంగ అవసరాలు తీరుతాయని అభిప్రాయపడ్డారు.

**NSD**